# Visit of Foreign Secretary Shri Vinay Kwatra to Nepal (February 13-14, 2023)

February 10, 2023

# నేపాల్‌లో విదేశాంగ కార్యదర్శి శ్రీ వినయ్ క్వాత్రా పర్యటన (13-14 ఫిబ్రవరి 2023)

ఫిబ్రవరి 10, 2023

నేపాల్ విదేశాంగ కార్యదర్శి శ్రీ భరత్ రాజ్ పాడ్యాల్ ఆహ్వానం మేరకు కేంద్ర విదేశాంగ కార్యదర్శి శ్రీ వినయ్ క్వాత్రా 2023 ఫిబ్రవరి 13-14 మధ్య నేపాల్‌లో అధికారికంగా పర్యటిస్తారు. విదేశాంగ కార్యదర్శిగా తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన నేపాల్‌ను విడిగా సందర్శించడం ఇదే ప్రథమం.

2. ఇరు దేశాల మధ్య అత్యున్నత స్థాయి సంప్రదింపులను తరచుగా కొనసాగించే సాంప్రదాయం మరియు భారత్ పాటించే ‘పొరుగుదేశాలకు ప్రాధాన్యం’ విధానం కింద నేపాల్‌తో సంబంధాలకు ఇచ్చే ప్రాధాన్యానికి అనుగుణంగా ఈ పర్యటన నిర్వహించబడుతోంది. ఈ పర్యటన సందర్భంగా ఇరువురు కార్యదర్శులు భారత్ మరియు నేపాల్ మధ్య బహుముఖ సహకారానికి సంబంధించిన విస్తృతాంశాలపై చర్చలు జరుపుతారు.

3. భారత్‌కు నేపాల్‌తో చారిత్రక, నాగరికతపరమైన సంబంధాలు ఉన్నాయి. భారత్ తోడ్పాటుతో పలు భారీ మౌలిక సదుపాయాలు మరియు సీమాంతర కనెక్టివిటీ ప్రాజెక్టులు పూర్తయిన నేపథ్యంలో ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత పటిష్టమయ్యాయి. ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పర్యటన తోడ్పడగలదు.

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.